# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దినపత్రిక

సంపుటి : 03    సంచిక : 107    బుధవారం 21-01-2026    పేజీలు : 4    వెల : 2/-

Website:- https://www.crimecounter.in/



క్రైం కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## ఓపెన్ ఐస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా విద్యార్థులకు టై ,బెల్టు లు పంపిణీ





క్రైమ్ కౌంటర్ న్యూస్ హుజూర్ నగర్ జనవరి 20

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని గోవిందపురంలో ఉన్న ప్రాథమిక పాఠశాల లో చదువుతున్న 70 మంది విద్యార్థులకు ఓపెన్ ఐస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ తరఫున ఈరోజు టై మరియు బెల్ట్ లు పంపిణి చేయడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టే. శ్రీనివాస్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహాయం చేయడం అభినందనీయమని తెలియజేశారు. సేవ సంస్థ సభ్యులు మాట్లాడుతూ ఓపెన్ ఐస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఈరోజు వరకు సూర్యాపేట జిల్లాలో తొమ్మిది పాఠశాలలకు, నల్గొండ జిల్లాలో ఆరు పాఠశాలలకు మొత్తం 15 పాఠశాలలోని 750 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 50,000 రూపాయల విలువైన టై మరియు బెల్టులు పంపిణీ చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కాలకుంట్ల చంద్రశేఖర్, అనంతు వీరస్వామి మరియు సంస్థ సభ్యులు కొడిమెల లక్ష్మణ్ , పిల్లి శివశంకర్ , కలాం సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు నిజా నిజాలు తెలుసుకోకుండా పోస్ట్ చేయడం నేరం...







జిల్లా డీఎస్పీ..

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా:-

నాగర్ కర్నూలు జిల్లా 9.01.2026న, సాయంత్రం సుమారు 5:00 గంటలకు, బిజినపల్లి మండలంలోని వెలిగొండ గేట్ సమీపంలో ఒక రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక ఆటో-రిక్షా టి జి 15 టి 6182 మరియు ఒక కారు టీఎస్ 06 ఎఫ్ డి 3969 రెండూ ఒకే దిశలో బిజినపల్లి వైపు వెళ్తున్నాయి. వెలిగొండ వద్దకు చేరుకోగానే, కారు యొక్క ముందు కుడి టైరు అకస్మాత్తుగా పగిలిపోవడంతో, కారు డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయి, ఆటోను వెనుక నుండి ఢీకొన్నాడు. దాంతో ఆటో బోల్తా పడి, డ్రైవర్‌కు రక్తస్రావమయ్యే గాయాలయ్యాయి. ఆటో డ్రైవర్ వెంటనే తన గ్రామస్తులకు సమాచారం అందించాడు. తర్వాత, సమీపంలో క్రికెట్ ఆడుకుంటున్న 20-30 సంవత్సరాల మధ్య వయస్సు గల 10 నుండి 20 మంది గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని కారు డ్రైవర్‌తో గొడవకు దిగారు. స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన ఆటో డ్రైవర్‌ను చికిత్స కోసం నాగర్‌కర్నూల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయాలైన కారు డ్రైవర్‌ను కూడా పోలీసుల వద్దకు తీసుకువచ్చి బ్రీత్‌లైజర్ పరీక్ష నిర్వహించారు. ఆ నివేదికలో ఏమీ తేలలేదు. కారు డ్రైవర్ చికిత్స కోసం ఆసుపత్రికి పంపమని ఎస్సై రెండవ సుబ్బరాజును కోరగా, కానిస్టేబుల్ మెడికల్ రిక్విజిషన్ సిద్ధం చేస్తున్నాడు. ఇంతలో గ్రామస్తులు పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. వారు గొడవ చేస్తూ, కారు డ్రైవర్‌ను ఆసుపత్రికి పంపకూడదని, తమకు అప్పగించాలని వాదించారు. ఈ క్రమంలో తీవ్ర వాగ్వాదం జరిగింది, ఆ సమయంలో వారు రెండవ ఎస్సై కాలర్ పట్టుకుని, ఇతర పోలీసు సిబ్బంది అయిన 1. ఎం. శ్రీనివాసులు హెచ్‌సి -1139, 2. కె. రవీందర్ పిసి-2830లను నెట్టారు. వారు పోలీసు అధికారులపై దాడి చేసి, వారి విధులను నిర్వర్తించకుండా అడ్డుకున్నారు, ఇది బి ఎన్ ఎస్ లోని సెక్షన్ 132, 352, 351(2), ఆర్/డబ్లు 3(5) ప్రకారం క్రిమినల్ నేరం. ఆ తర్వాత గుంపు ఎస్ హెచ్ ఓ క్వార్టర్స్ వైపు వెళ్లి, పోలీస్ స్టేషన్‌లోని ఎస్ హెచ్ ఓ నివాసం వద్ద ఉన్న పూలకుండీలను పగలగొట్టింది, ఇది పి డి పి పి చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం నేరం. శబ్దాలు విని, ఎస్ హెచ్ ఓ బి. శ్రీనివాస్ సాధారణ దుస్తులలో తన క్వార్టర్స్ నుండి బయటకు వచ్చారు. ఆ వ్యక్తులు ఎస్ హెచ్ ఓ తో కూడా వాగ్వాదానికి దిగి గొడవ సృష్టించారు. తర్వాత ఎస్ హెచ్ ఓ. వారిని చెదరగొట్టారు. ఆటో డ్రైవర్ గ్రామస్తులు పోలీస్ స్టేషన్‌లో గొడవ సృష్టించి, పోలీసు అధికారుల విధులకు ఆటంకం కలిగించి, ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేశారు. తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి, వారు సోషల్ మీడియా గ్రూపులలో తప్పుడు వార్తలను ప్రచారం చేశారు, ఎస్ హెచ్ ఓ పోలీస్ స్టేషన్‌లో సాధారణ దుస్తులలో విధులకు హాజరయ్యారని ఆరోపించారు, వాస్తవానికి అతను పరిస్థితిని అదుపు చేయడానికి మాత్రమే తన క్వార్టర్స్ నుండి బయటకు వచ్చారు. అని నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్

పత్రిక విలేకరుల సమావేశంలో తెలిపారు.

# రేషన్‌కార్డుదారులకి శుభవార్త చెప్పిన సీఎం రేవంత్..





తెలంగాణలో అర్హత ఉండి కూడా కొత్త రేషన్ కార్డులు రాని వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త అందించారు. అర్హులైన వారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని, ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు అందరికీ అందాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. రేషన్ కార్డు ఉంటేనే ప్రభుత్వం అమలు చేస్తోన్న అనేక సంక్షేమ పథకాలకు అర్హులవుతారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. తెలంగాణ లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భారీ సంఖ్యలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయినా ఇప్పటికీ కూడా చాలా మందికి కొత్త రేషన్ కార్డులు రాలేదు. ఈ క్రమంలో అర్హత ఉండి రేషన్ కార్డులు రాని వారికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. అర్హులైనా రేషన్ కార్డు రాని వారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. తమ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి తప్పకుండా రేషన్ కార్డు మంజూరు చేస్తుందని స్పష్టం చేశారు. అర్హులెవరూ ప్రభుత్వ పథకాలు కోల్పోవద్దన్నదే తమ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ఖమ్మం జిల్లాలో పర్యటించారు. ఈ క్రమంలో మద్దులపల్లిలో నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డుపై కీలక ప్రకటన చేశారు. పేదలెవ్వరూ ఇబ్బంది పడకూడదనేదే తమ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన ఏ ఒక్కరూ కూడా ఆహార భద్రతకు దూరం కాకూడదని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో రేషన్ కార్డుకు అర్హత ఉండి.. ఇప్పటివరకు పొందని వారికి ఆయన శుభవార్త చెప్పారు. అలాంటి వారు తప్పనిసరిగా మరోసారి కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని పేదలందరికీ రేషన్ కార్డులు అందించే బాధ్యత తమ ప్రభుత్వం మీద ఉందన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో కొత్త రేషన్ కార్డుల మాటే ఎత్తలేదని ఆయన ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో రేషన్ కార్డుల కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఇప్పటికే అర్హులైన వారిలో చాలా మందికి రేషన్ కార్డులు పంపిణీ చేశామని.. ఇంకా ఎవరికైనా రాకపోతే మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటే.. అధికారులు వాటిని పరిశీలించి.. నిజమైన లబ్ధిదారులు అయితే వారికి రేషన్ కార్డు మంజూరు చేస్తారని రేవంత్ స్పష్టం చేశారు. రేషన్ కార్డు ద్వారా కేవలం ఆహార భద్రత మాత్రమే కాక.. అనేక ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు అర్హత లభిస్తుందన్నారు. అందుకే అర్హులైన ప్రతి ఒక్కరూ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు.

## పోలీసు అధికారుల నెలవారి సమీక్ష సమావేశం



రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రయాణ సమయంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలి.

వాహనాలపై నిలబడి ప్రయాణం చేయడం ప్రమాదం

ఒక ప్రమాదం కొన్ని లికుటుంబాల దుఃఖానికి కారణం

ద్విచ్రవాహనం నడిపే ప్రతి వ్యక్తి హెల్మెట్ తప్పనిసరి

సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారులు ముందుకు రావాలి

క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు జనవరి 20 చిలుకూరు మండల ప్రతినిధి కోల శ్రీనివాస్ గౌడ్

సూర్యాపేట జిల్లా ,చిలుకూరు మండల పోలీసు అధికారుల నెలవారి సమీక్ష సమావేశంను ఎస్సై హనుమ నాయక్

నిర్వహించి మీడియా మరియు సోషల్ మీడియా మిత్రులకు అనుసంధానం లో బాగంగా రోడ్డు భద్రతా సమీక్ష గురించి మాట్లాడుతూ పోలీసు వారితో పాటు మీడియా వారు కూడా ప్రజలకు వాహనాలు నడపటం కల్పించాలని తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

పోలీసు పని విభాగాల్లో సమయానుకూలంగా వున్నపుడే ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని తమ సిబ్బందికి సూచిస్తూ, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించకుండా ,కఠిన చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదంలో ఒక్క ప్రాణం కూడా పోకుండా సిబ్బంది పని చేయాలని ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్సై హనుమ నాయక్ ,పోలీసు సిబ్బంది మరియు పత్రిక విలేకరులు పాల్గొన్నారు.

## పేద మధ్యతరగతి మహిళల జీవితాల్లో భద్రత ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యం



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

క్రైమ్ కౌంటర్ న్యూస్ యాదగిరిగుట్ట జనవరి 20

యాదగిరిగుట్ట మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ & చీరల పంపిణీ కార్యక్రమంలోలిలి పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,

మహిళల ఆర్థిక స్వావలంబనకే రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని, స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడమే లక్ష్యంగా వడ్డీ లేని రుణాల పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. పేద, మధ్యతరగతి మహిళల జీవితాల్లో భద్రత, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మహిళా సంఘాలు స్వయం ఉపాధితో అభివృద్ధి సాధించి కుటుంబాలకే కాదు సమాజానికి దిశానిర్దేశం చేయాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన మహిళకు చేరేలా కృషి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

## సినీ చిత్ర దర్శకులు కొండాపురం గ్రామం లో పర్యటన



క్రైమ్ కౌంటర్ న్యూస్ కొండాపురం జనవరి 20 చిలుకూరు మండల ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్

దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణంలో భాగంగా , సహ నిర్మాతల చేరికల కోసం, దొడ్డి కొమరయ్య చిత్ర దర్శకులు మహాలంక సేనాపతి, చిలుకూరు మండలం కొండాపురం గ్రామంలో పర్యటించటం జరిగిందని ,దొడ్డి కొమరయ్య సినిమా సహనిర్మాత, కోదాడ నియోజకవర్గం చైర్మన్, అంకతి అనసూయ, ఒక ప్రకటనలో తెలియజేశారు.

**తొలి అమరుడు**

ఏ తెలంగాణ ప్రజల కోసం అయితే ఆనాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య చనిపోయాడో, అదే ప్రజల చేత దొడ్డి కొమరయ్య సినిమా తీయాలన్న ఆలోచనతో , తెలంగాణలోన 243 కులాల నుండి 1000 ల మంది సహ నిర్మాతలను, సినిమా నిర్మాణంలోకి భాగస్వాములను చేస్తున్నాం తద్వారా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య చరిత్రను నేటి తరానికి తెలియజేయటం మా మొదటి లక్ష్యం అని, దొడ్డి కొమరయ్య చిత్ర దర్శకులు, మహాలంక సాయిబాబా ఒక ప్రకటనలో తెలియజేశారు.

**ఈ స్వాతంత్ర భారతం లో అంటరానితానమా???**

స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అవకాశాలు ఇవ్వడం లేదని, తెలంగాణ కళాకారులు అంటే అంత అంటరానివారా, లేక కళను ప్రదర్శించే చేతకానివారా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**సినీ రంగాన్ని ప్రశ్నిస్తూ**

ఇక నుంచి తెలంగాణ ప్రజలు సినిమా చూసేవాళ్ళం కాదు, సినిమా తీసే వాళ్ళం అని చిత్ర పరిశ్రమకు సవాల్ చేస్తూ, ఇండియన్ పీపుల్ ఫ్యాక్టరీ అనే బ్యానర్ పై, తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య సినిమాను నిర్మిస్తున్నామని, వారన్నారు.

ఈ కార్యక్రమంలో, పాయిలి రమేష్. శ్రీరామ్ కోటేశ్వరరావు. బుడిగం ఝాన్సీ, కీతవిజేత,దర్శక నిర్మాతలు, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ మున్సిపల్ 1వ వార్డు ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామినేని రజని నరేష్.



మీ తోబుట్టువుగా ఆశీర్వదించండి.
వార్డు అభివృద్ధికి తోడ్పాటు అందించండి.
ఒకటో వార్డ్ అభ్యర్థి సామినేని రజని నరేష్.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, లక్ష్మీపురం. జనవరి 20 ( జిల్లా బ్యూరో)

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ త్వరలో జరగనున్న ఎన్నికల సందర్భంగా 20-01-2026 న మంగళవారం కోదాడ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ గారి ఆధ్వర్యంలో లక్ష్మీపురం ఒకటో వార్డులో కోదాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నిరంతరం తన నియోజకవర్గ ప్రజల యోగక్షేమాల కోసం అలుపెరగని పోరాటం చేస్తూ వేల కోట్ల బడ్జెట్ ను, మన ప్రియతమ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రవేశపెట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మన శాసన సభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ప్రియతమ స్వర్గీయ సామినేని వెంకటేశ్వర్లు గారి రెండవ కోడలు సామినేని నరేష్ సతీమణి సామినేని రజని నరేష్ ను లక్ష్మీపురం ప్రజలు ఆశీర్వదించి మున్సిపాలిటీకి పంపించాలని కోరుతూ ఈరోజు ప్రచార కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు,అభిమానుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించినారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన లక్ష్మీపురం ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామినేని రజని నరేష్ మాట్లాడుతూ, తమ్మర లక్ష్మీపురం ప్రజలు మా కుటుంబాన్ని కొన్ని దశాబ్దాలుగా ఎంతో ఆదరించి, అభిమానించి, మా మామగారైన స్వర్గీయ సామినేని వెంకటేశ్వర్లు గారి నుండి, మా తోటి కోడలు సామినేని ప్రమీల మరియు నా భర్త గారైన నరేష్ కి మీ హృదయాలలో మహోన్నతమైన స్థానాన్ని పదిలపరిచి వారిని ఏ విధంగా అయితే రాజకీయంగా, ప్రజలకు సేవ చేసే బాధ్యతను ఇచ్చి ముందుకు నడిపించిన మీకు నా ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతూ, అదే బాటలో, అదే సంకల్పంతో, మీకు సేవ చేసే భాగ్యాన్ని నాకు కలగ చేస్తారని, మీ తోపుట్టుగా ఆశీర్వదించి, మున్సిపాలిటీకి పంపిస్తారని, ఏ విధంగా అయితే మా కుటుంబం తమ్మర గ్రామానికి అలుపెరుగని పోరాటంతో సేవ చేసి వారి మన్నలను పొందినారో అదేవిధంగా నేను లక్ష్మీపురం ఒకటో వార్డు ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని నాకు కల్పిస్తారని, మీ రుణానుబంధాన్ని తీర్చుకునే విధంగా నాకు ఈ అవకాశాన్ని కల్పించి భారీ మెజార్టీతో మున్సిపల్ కి పంపిస్తారని, మరోసారి నా హృదయపూర్వక అభినందనలు మీకు తెలియజేస్తున్నానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సామినేని రమేష్, స్వామినేని నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందరపు అనంత రాములు, బత్తిని నాగేశ్వరరావు, కోదాటి వెంకటేశ్వర్లు, కనగాల కొండయ్య, అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణ కమిటీ చైర్మన్, నూతనంగా మూడో వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న వంగూరు గోపి, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు మాతంగి రమేష్, మరియు లక్ష్మీపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా సోదరీ, సోదరీమణులు, యువ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 24 న చలో కోదాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.



కర్ల రాజేష్ మృతి పోలీసు దౌర్జన్యానికి ప్రత్యక్ష నిదర్శనం.
చిలుకూరు ఎస్సైతో పాటు సంబంధిత అధికారులపై తక్షణ క్రిమినల్ చర్యలు చేపట్టాలి
పోలీసు కస్టడీ మరణాలపై ప్రభుత్వం మౌనాన్ని వీడాలి.
కాంగ్రెస్ పాలనలో పోలీస్ రాజ్యం కొనసాగుతోంది.
నిరపరాధులపై అక్రమ కేసులు బనాయించడం పరిపాటిగా మారింది.
బాధ్యుల్ని రక్షించే ప్రయత్నాలు చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్.
ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు.
బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం మరియు పరిహారం అందించాలి.
ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే చలో కోదాడ.
ప్రజాపోరాటానికి సిద్ధమైన మల్లన్న.
న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు.
మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నేతృత్వంలో ఉద్యమం.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 20 ( జిల్లా బ్యూరో)

చలో కోదాడ కార్యక్రమంలో ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి.మీడియా సమావేశంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు.కర్ల రాజేష్ మృతికి కారకులైన చిలుకూరు ఎస్సైతో పాటు సంబంధిత పోలీసు అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, అలాగే పోలీసుల దౌర్జన్యానికి అండగా నిలుస్తున్న కాంగ్రెస్ అరాచక పాలనను ఖండిస్తూ, అక్రమ కేసులు బనాయిస్తున్న పోలీసుల వైఖరికి నిరసనగా బొల్లం మల్లయ్య యాదవ్ నేతృత్వంలో చలో కోదాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోలీసు కస్టడీలో కర్ల రాజేష్ అనుమానాస్పద మృతి చెందడం ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచిన ఘటన. ఈ ఘటనపై ప్రభుత్వం మౌనం పాటించడం, బాధ్యులైన అధికారులను రక్షించే ప్రయత్నాలు చేయడం అత్యంత ఖండనీయమైనవి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీస్ వ్యవస్థను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తూ, ప్రజలపై దౌర్జన్యాలు, అక్రమ కేసులు బనాయించడం నిత్యకృత్యంగా మారిందిబాధ్యులపై చర్యలు తీసుకునే వరకు పోరాటం ఆగదు.పోలీసు దౌర్జన్యానికి వ్యతిరేకంగా ప్రజల ఐక్య పోరాటమే పరిష్కారం. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా,ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగించాలనే సంకల్పంతో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గారి నేతృత్వంలో "చలో కోదాడ" కార్యక్రమం చేపట్టబడింది. ఈ కార్యక్రమానికి ప్రజలు, ప్రజాసంఘాలు, యువజనులు, మహిళలు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు ముత్తవరపు రమేష్, పొట్టా విజయ కిరణ్, గుడిపూడి శ్రీకాంత్, బట్టు కోటేశ్వరరావు, షేక్ అబ్దుల్ నభీ, యరమాల శ్రీను, పోట్ల సతీష్, నల్లపాటి శ్రీనివాసరావు, పర్స హరి, పోతుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అభిషేకాలు, ఆకు పూజలు, అన్నదాన కార్యక్రమం.






క్రైం కౌంటర్ న్యూస్ చిలుకూరు. జనవరి 20 ( జిల్లా బ్యూరో)

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం చిలుకూరు గ్రామంలో కొన్ని శతాబ్దాలుగా కొలువైయున్న కాలవోడ్డు శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఈరోజు అనగా జనవరి నెల 3 వ మంగళవారం, తెలుగు నెలలో మాఘమాసం లో మొదటి మంగళవారం తేది. 20-01-2026న మన చిలుకూరు కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని, ఆలయం చుట్టూ శ్రీ రామ జయ రామ జయజయ రామ అంటూ ప్రదక్షిణలు చేస్తూ వారి మొక్కుబడులు తీర్చుకుని, స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజలు నిర్వహించారు. భక్తులకు ఆలయం అర్చకులు స్వామి వారి దివ్య అనుగ్రహంతో సకల శుభాలు కలగాలని ఆశీస్సులు అందజేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తదుపరి ఆలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ప్రసాదం అందజేసారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయం ఛైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు, మాదారపు లక్ష్మయ్య, చంద్రయ్య, సుశీల గోపయ్య చలమయ్య శ్రీను, వీరభద్రం, బొబ్బా సమ్మిరెడ్డి,. రోజా భవానీ, కొడారు లక్ష్మీ, లావణ్య, మంగమ్మ, పద్మ, గ్రామం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## జిల్లాలోని 109 మంది దివ్యాంగులకు 1.09 కోట్ల రూపాయల వ్యయం చేసే దివ్యాంగుల పరికరాలు మంజూరు



వడ్డీ లేని రుణాలు చెక్కులుఇందిరమ్మ చీరల పంపిణీ
దివ్యాంగులు ట్రై సైకిల్స్, మోటర్ స్కూటీలు,లాప్ టాప్ లు పంపిణీ
రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

క్రైమ్ కౌంటర్ న్యూస్ హుజూర్ నగర్ జనవరి 20

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమంలో భాగంగా మహిళ సంఘాలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వడ్డీ లేని రుణాలలో భాగంగా హుజూర్ నగర్ మున్సిపాలిటీలో 365 స్వయం సహాయక సంఘాలకు 1, 36,62,586 రూపాయల చెక్కులను అందజేశారు. అంతేకాక సూర్యాపేట జిల్లాలోని 109 మంది దివ్యాంగులకు 1.09 కోట్ల రూపాయల వ్యయం చేసే దివ్యాంగుల పరికరాలు మంజూరు అవ్వగా కోదాడ, నియోజకవర్గం లకు చెందిన 50 మందికి అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత మహిళలతో పాటు పట్టణ ప్రాంత మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద చెక్కులను పంపిణీ చేస్తున్నదని చెప్పారు.దివ్యాంగులు ట్రై సైకిల్స్, మోటర్ స్కూటీలు,లాప్ టాప్ లను ఇస్తున్నామని హుజూర్నగర్ లో ఇంకా ఎక్కువ సంఖ్యలో పరికరాలు అవసరం అయితే ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని అర్హత ఉన్న వారందరికీ దివ్యంగా పరికరాలు ఇస్తామన్నారు. హుజూర్ నగర్ లో 912మహిళా సంఘాలకు బ్యాంకు రుణాల కింద 272 కోట్ల రూపాయలు,స్త్రీ నిధి కింద 785 సంఘాలకు 32 కోట్లు 60 లక్షలు, స్వయం ఉపాధి కింద 127 సంఘాలకు 1. 90 కోట్ల రూపాయల రుణాలను అందజేసినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీలో భాగంగా హుజూర్నగర్ మున్సిపాలిటీలో 7836 చీరలను పంపిణీ చేస్తున్నామని ఈనెల 22న ఇంకా అవసరమైన వారందరికీ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. హుజూర్నగర్ అభివృద్ధిలో భాగంగా అనేక కార్యక్రమాలను చేపట్టామని ప్రత్యేకించి వైద్య సహాయం అవసరమైన వారికి అవసరమైన 461 మందికి కోటి 92 లక్షల రూపాయల చెక్కులను నేడు పంపిణీ చేశామని,ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఇప్పటి వరకు 21 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని రామస్వామి గుట్ట దగ్గర ఉన్న 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇండ్లు లేని నిరుపేదలకు ఇస్తామని,ఇల్లు అవసరమైన వారు రెండు రోజుల్లో దరఖాస్తుల సమర్పించాలని మంత్రి కోరారు.హుజూర్ నగర్లో డిగ్రీ,జూనియర్ కళాశాలలో నిర్మాణం,ఆసుపత్రిలో సిటీ స్కాన్,డయాలసిస్,బ్లడ్ బ్యాంకు వంటివి ఏర్పాటు చేశామని నాగార్జునసాగర్ కింద ఇప్పటి వరకు పండించని విధంగా రెండేళ్లలో అత్యధిక పంట పండించడమే కాకుండా ఎం ఎస్ పి కి అత్యధిక ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 13,500 కోట్ల రూపాయల వ్యయంతో 3.17 కోట్ల మందికి ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యాన్ని ఇస్తున్నామని హుజూర్నగర్ లో 123 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల మంజూరు అయిందని ఈనెల 23న రాష్ట్ర గవర్నర్ ద్వారా వ్యవసాయ కళాశాల శంకుస్థాపనకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. మహిళా సంక్షేమంలో భాగంగా ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని కల్పించడం జరిగిందని,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తీస్తున్నామని,సన్న బియ్యం, నూతన రేషన్ కార్డ్, విద్య,వైద్యం, రహదారులను ఏర్పాటు చేశామని, నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహించి 4500 మందికి ఉద్యోగాలు ఇచ్చామని,28 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్ నిర్మించానని తెలిపారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ వడ్డీ లేని రుణాల ద్వారా మహిళలు ఆదాయాన్ని సమకూర్చుకొని అభివృద్ధి చెందేందుకుప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తున్నదని అన్నారు.అలాగే దివ్యాంగులకు ఇచ్చే పరికరాల ద్వారా వారికి ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు.రాష్ట్ర వికలాంగుల సంస్థ కార్పోరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్,జిల్లా ఎస్పీ కే నరసింహ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా దేశ్ ముఖ్, ఆర్డిఓ శ్రీనివాస్ లు, తదితరులు, పాల్గొన్నారు.

## చిలుకూరు జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలకు కొడారు కల్పన 5000 ఆర్థిక సాయం



క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు జనవరి 20 నియోజకవర్గ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో ప్రతి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు రిపబ్లిక్ డే పురస్కరించుకొని ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతూ ఉంటుంది. ఈ ఆటల పోటీలో గెలిచినటువంటి విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం జరుగుతూ ఉంటుంది. ఇందులో భాగంగా కామ్రేడ్ దొడ్డ నరసయ్య గారి సతీమణి కామ్రేడ్ దొడ్డ పద్మ గారు ప్రతి సంవత్సరం 5000 రూపాయలు బహుమతులకు గాను పాఠశాలకు పంపించేవారు. ప్రస్తుతం వారు మన మధ్యలో లేకున్నా వారి కూతురు కామ్రేడ్ కొడారు కల్పన, ఈ సంవత్సరం 5000 రూపాయలు దొడ్డ పద్మ గారి పేరుతో పాఠశాలకు పంపించడం జరిగింది. ప్రధాన ఉపాధ్యాయులు కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ తనకి ఆర్థిక సాయం గా వచ్చిన ఐదు వేల రూపాయలను పిల్లల ఆటల పోటీల్లో గెలిచినటువంటి వారికి బహుమతులు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె రవి, గంగాధర్, ఎస్ కే జానీ పాల్గొనడం జరిగింది.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రపంచంలోనే ఆదర్శవంతమైన విద్యాసంస్థలుగా నిలవబోతున్నాయి



రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి

క్రైమ్ కౌంటర్ న్యూస్ గరిడేపల్లి (గడ్డిపల్లి) జనవరి 20

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రపంచంలోనే ఆదర్శవంతమైన విద్యాసంస్థలుగా నిలవబోతున్నాయని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.మంగళవారం ఆయన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామం సమీపంలో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులను తనిఖీ చేశారు. హుజూర్నగర్ నియోజకవర్గం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి లో 200 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఈ సంవత్సరం అంతానికి పూర్తిచేయాలని మంత్రి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. 5 లక్షల 36వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో 2500 మంది విద్యార్థులకు విద్యతోపాటు వసతి కల్పించే విధంగా అన్ని హంగులతో పాఠశాల భవనాలు, హాస్టళ్లు, స్టాఫ్ క్వార్టర్స్ తో ఈ పాఠశాలను నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో దేశ అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులు పోటీపడే విధంగా ఇంగ్లీష్ మీడియం తో పాటు సీబీఎస్ఈ సిలబస్ ను ఈ పాఠశాలల్లో అమలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. గడ్డిపల్లి గ్రామానికి ఇంత మంచి విద్యాసంస్థ రావడం గర్వకారణం అని తెలిపారు. భవన నిర్మాణం వేగవంతం చేయడంతో పాటు నాణ్యత ఉండేలా చూసుకోవాలని నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదని తాను నెలకొకసారి పాఠశాల నిర్మాణం తనిఖీ చేస్తానని పాఠశాల నిర్మాణానికి అవసరమైన ఇసుక,బిల్స్ సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని మంత్రి వెల్లడించారు. గడ్డిపల్లి వద్ద నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ నిర్మాణ పాఠశాల నివారణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర విద్య మౌలిక సదుపాయాల సంస్థ నుండి గణపత్ రెడ్డిని ఆయన కోరారు. ఈ పాఠశాల నిర్మాణంలో భాగంగా 20 కోట్ల రూపాయలతో మంజూరు చేసిన బి టి డబుల్ రోడ్డును ఈ వేసవిలోగా పూర్తిచేయాల్సిందిగా మంత్రి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర విద్య మౌలిక సదుపాయాల కార్పొరేషన్ ఎండి గణపతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 79 నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేయడం జరిగిందని వాటిలో 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. 2500 మంది విద్యార్థులకు హాస్టల్స్, స్టాఫ్ క్వార్టర్స్,డైనింగ్ హాల్,కిచెన్ వంటివి ఏర్పాటు చేయడం జరుగుతున్నదని వచ్చే విద్యా సంవత్సరం నాటికి గడ్డిపల్లి పాఠశాలను పూర్తి చేసి అప్పగిస్తామని తెలిపారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ,జిల్లా ఎస్పీ కే నరసింహ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్, ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య, ఆర్డీవో శ్రీనివాసులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## బోత్తలపాలెం -2 అంగనవాడి కేంద్రంలో జన్మదిన వేడుకలు



క్రైమ్ కౌంటర్ న్యూస్ పాలకవీడు జనవరి 20

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం బోత్తలపాలెం అంగన్వాడి కేంద్రంబి2 లో మండే సోమయ్య శ్రావణి కుమారుడు లియాన్స్ (2 సంవత్సరాలు) రెండవ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ సుధారాణి హాజరయ్యారు, కేక్ కట్ చేసిన అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం చాలా సంతోషకరమని హర్షినియమని పేర్కొన్నారు అంగన్వాడీ కేంద్రాలను ప్రజలఉపయోగించుకోవాలని 05 సంవత్సరముల లోపుపిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని ఆమె సూచించారు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారం అందుతుందని గుడ్లు పాలు మరియు పౌష్టికాహారం ఇస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు గర్భిణులకు బాలింత లుచిన్నారులు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిస్టిపాటి సైదిరెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి బాబు అంగన్వాడి టీచర్ ఎస్ ప్రేమలత ఆశా వర్కర్లు పిన్నెల్లి జ్యోతి నాగ సుకన్య నాయకులు పిన్నెల్లి ఉపేందర్ రావ్ ప్రైమరీ స్కూల్ టీచర్ పుల్లయ్య అనంత ప్రకాష్ వార్డు మెంబర్లు రామినేని నరేష్ అందే కనకయ్య వల్లపు దాసు వీరబాబు అందే రాధ పొదిల అనూష అనూష మెండే శ్రావణి గుడిపాటి మట్టమ్మ ధూపాటి భార్గవి ధూపాటి శిరీష మరియు పిల్లలు పాల్గొన్నారు

## తమ భూమిని ఆక్రమించిన వారి పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన



రైతు మల్లు బిక్ష్మ రెడ్డి

క్రైమ్ కౌంటర్ న్యూస్ శ్రీరంగపురం జనవరి 20 నియోజకవర్గ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజక వర్గం,

కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం లో తమకు వారసత్వంగా వచ్చిన ఒక ఎకరం ఇరవై ఏడు గుంటల భూమిని అక్రమంగా ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని మల్లు బిక్ష్మా రెడ్డి కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్ ను కోరారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ ను కలిసి భూమికి సంబంధించిన అన్ని పత్రాలను అందించి సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లారు. తాము ఎన్నో ఏండ్లుగా అట్టి పొలాన్ని సాగు చేసుకుంటున్నామని రాత్రికి, రాత్రి కొంతమంది వ్యక్తులు నాటు వేసిన భూమిని దున్ని అక్రమంగా ఆక్రమించారని ఆవేదన వ్యక్తం చేశారు. రికార్డులు అన్ని పరిశీలించి న్యాయం చేయవలసిందిగా కలెక్టర్ ని కోరారు.

# కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా ఎగరడం ఖాయం



బొల్లం మల్లయ్య యాదవ్
మాజీ ఎమ్మెల్యే.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, లక్ష్మీపురం. జనవరి 20 ( జిల్లా బ్యూరో)

త్వరలో జరగనున్న జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి మంగళవారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలో లక్ష్మీపురం, తమ్మర, మరియు కొమరబండ సంబంధించిన వార్డులలో ఆయన పర్యటించారు అక్కడ ఏర్పాటు చేసిన సమావేశాలకు ముఖ్య అతిధిగా కోదాడ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదిన్నరేళ్ళ బీఆర్ఎస్ పార్టీ పాలనలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌరవ కేసీఆర్ ఆధ్వర్యంలో అనేక ప్రజా సంక్షేమ పథకాలను అందించి రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచాడని ఆయన అన్నారు. గడచిన రెండు సంవత్సరాల క్రితం అలివి కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ఈ మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వానికి గడిచిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పల్లె ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని, రేపు జరగబోయే మున్సిపాలిటీల్లో ఎన్నికల్లో కూడా పట్టణ ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా టిఆర్ఎస్ పాలనలో పట్టణ ప్రగతి పథకం కింద మున్సిపాలిటీల్లో అన్ని రంగాలలో అభివృద్ధి చేసి పట్టణాలను తీర్చిదిద్దిన బీఆర్ఎస్ పాలనకు గడచిన రెండేళ్లుగా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ పాలనకు ఉన్న తేడాను పట్టణ ప్రజలు అన్ని విధాల గమనిస్తున్నారని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో కోదాడ మున్సిపాలిటీలో 35 వార్డులలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించి కోదాడ మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరవేయటం ఖాయమని ఆయన ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు షేక్ నయీమ్ మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్యబాబు, మాజీ సర్పంచ్ అనంతు సైదయ్య, కర్ల సుందర్ బాబు, ఎండి ఇమ్రాన్ ఖాన్ మామిడి రామారావు, అలవాల వెంకట్, కనగాల శ్రీధర్, కోదాటి నరసింహారావు, కోదాటి కృష్ణయ్య, వేముల వీరబాబు, బొజ్జ గోపి, గుండె రాజేష్ ,అల్లూరి వెంకట్, మీరా, మస్తాన్,కార్తీక్, వీరబాబు, బోడ చందు, తిరుపతిరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసు అధికారుల నెలవారి




రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రయాణ సమయంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలి.
వాహనాలపై నిలబడి ప్రయాణం చేయడం ప్రమాదం
ఒక ప్రమాదం కొన్ని లికుటుంబాల దుఃఖానికి కారణం
ద్విచ్రవాహనం నడిపే ప్రతి వ్యక్తి హెల్మెట్ తప్పనిసరి
సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారులు ముందుకు రావాలి

క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు జనవరి 20 చిలుకూరు మండల ప్రతినిధి కోల శ్రీనివాస్ గౌడ్

సూర్యాపేట జిల్లా ,చిలుకూరు మండల పోలీసు అధికారుల నెలవారి సమీక్ష సమావేశంను ఎస్సై హనుమ నాయక్

నిర్వహించి మీడియా మరియు సోషల్ మీడియా మిత్రులకు అనుసంధానం లో బాగంగా రోడ్డు భద్రతా సమీక్ష గురించి మాట్లాడుతూ పోలీసు వారితో పాటు మీడియా వారు కూడా ప్రజలకు వాహనాలు నడపటం కల్పించాలని తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పోలీసు పని విభాగాల్లో సమయానుకూలంగా వున్నపుడే ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని తమ సిబ్బందికి సూచిస్తూ, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించకుండా ,కఠిన చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదంలో ఒక్క ప్రాణం కూడా పోకుండా సిబ్బంది పని చేయాలని ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్సై హనుమ నాయక్ ,పోలీసు సిబ్బంది మరియు పత్రిక విలేకరులు పాల్గొన్నారు.

## కోహ్లిలో ఆకలి ఇంకా తగ్గలేదు, 45 ఏళ్ల వరకూ వన్డేలు ఆడగలడు..



టీ – 20, టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లి వన్డేల్లో అద్భుత పునరాగమనం చేశాడు. అక్టోబర్ నుంచి ఆడిన తొమ్మిది మ్యాచ్‌ల్లో 616 పరుగులు సాధించాడు. అందేలె మూడు సెంచరీలు సాధించి నంబర్ వన్ ర్యాంకును తిరిగి దక్కించుకున్నాడు. 37 ఏళ్ల వయసులోనూ అతని ఫిట్‌నెస్, దృఢ సంకల్పాన్ని మాజీ పేసర్ సైమన్ డౌల్ ప్రశంసించారు. కోహ్లీ ఆటతీరు, యువతరం ఉత్సాహాన్ని గుర్తు చేస్తోందని డౌల్ అభిప్రాయపడ్డాడు. టీ20, టెస్టులకు గుడ్ బై చెప్పి అక్టోబర్‌లో వన్డేల్లో ఎంట్రీ ఇచ్చిన కోహ్లి తన 2.శీను చూయించాడు. కోహ్లీ తొమ్మిది మ్యాచ్‌ల్లో 616 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, మూడు అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఆస్ట్రేలియా పర్యటనలో వరుసగా రెండు డకౌట్లు రావడంతో అనేక సందేహాలు వచ్చాయి. కానీ ఆ తర్వాత కోహ్లీ తన పాత శైలిని తిరిగి సంపాదించుకున్నాడు. నాలుగేళ్ల గ్యాప్ తర్వాత మళ్లీ ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఈ నేపథ్యంలో మాజీ న్యూజిలాండ్ పేసర్ సైమన్ డౌల్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించాడు. 37 ఏళ్ల వయసులోనూ కోహ్లీ చూపిస్తున్న దృఢ సంకల్పం, ఫిట్‌నెస్ అసాధారణమని వ్యాఖ్యానించాడు. కోహ్లీ ఇంకో ఎనిమిదేళ్లు అంతర్జాతీయ క్రికెట్ ఆడినా ఆశ్చర్యం లేదని డౌల్ అభిప్రాయపడ్డాడు. న్యూజిలాండ్‌తో జరిగిన డిసైడర్ వన్డేలో భారత్ 338 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేకపోయినా, కోహ్లీ చేసిన 124 పరుగుల పోరాట ఇన్నింగ్స్ అందరి ప్రశంసలు అందుకుంది. ఆ మ్యాచ్ అనంతరం డౌల్ మాట్లాడుతూ "కోహ్లీ కొట్టే షాట్లు ఎంత క్లీన్‌గా ఉంటాయో చెప్పక్కర్లేదు. అంతకన్నా ముఖ్యంగా ఫీల్డ్‌ను ఎలా వినియోగించుకుంటాడో, వికెట్ల మధ్య ఎలా పరుగులు తీస్తాడో చూడాలి. వయసు ఎంతైనా అతనిలో ఇంకా యూత్ ఎనర్జీ కనిపిస్తుంది. ఆ జట్టులో ఇప్పటికీ అతనే ఫిటెస్ట్ ప్లేయర్ కావచ్చు. అదే ప్రొఫెషనలిజం" అన్నాడు. "ఓటమి అంచుల దాకా వెళ్లిన మ్యాచ్‌లోనూ జట్టును తిరిగి పోటీలోకి లాగాలనే తపన కోహ్లీ వద్ద కనిపిస్తుంది. తన కోసం మాత్రమే కాదు, జట్టు కోసం కూడా అదే స్థాయిలో పరుగులు తీస్తాడు.

# అగార్కర్ పెద్ద ప్లాన్.. విరాట్,రోహిత్‌కు భారీ షాక్!



భారత క్రికెట్ లో పెద్ద మార్పులు రానున్నాయి! సెలెక్షన్ కమిటీ, బీసీసీఐకి సంచలన ప్రతిపాదనలు చేసింది. ఏ+ కేటగిరీని తీసేసి, కేవలం ఏ, బీ, సీ గ్రేడ్లే కొనసాగించాలనే ఆలోచనలో ఉన్నారు. దీనివల్ల స్టార్ ఆటగాళ్ల కాంట్రాక్ట్ విలువలు మారే అవకాశం ఉంది. బుమ్రా, గిల్ వంటివారు టాప్ లో ఉంటారని అంచనా. అర్ష్‌దీప్ సింగ్‌కి ప్రమోషన్ లభించే అవకాశం ఉంది. అతడు సి కేటగిరీ నుంచి బీ కేటగిరీకి వచ్చే ఛాన్స్ ఉంది. భారత క్రికెట్‌లో కీలక మార్పులకు బీజం పడినట్టుగా కనిపిస్తోంది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ, బీసీసీఐకి కేంద్ర కాంట్రాక్టుల విషయంలో సంచలన ప్రతిపాదనలు చేసినట్టు సమాచారం. ప్రస్తుతం అమల్లో ఉన్న ఏ + కేటగిరీని పూర్తిగా తొలగించాలనే ఆలోచనలో సెలెక్టర్లు ఉన్నారని వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రతిపాదనకు బీసీసీఐ ఆమోదం లభిస్తే, ఇకపై భారత క్రికెట్‌లో కేవలం ఏ, బీ, సీ అనే మూడు కేటగిరీలే కొనసాగనున్నాయి. ప్రస్తుతం ఏ+ గ్రేడ్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ , జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా ఉన్నారు. అయితే ఈ నలుగురిలో అన్ని ఫార్మాట్లలో కొనసాగుతున్న ఏకైక ఆటగాడు బుమ్రానే కావడం గమనార్హం. జడేజా ఇప్పటికే టీ20లకు గుడ్‌బై చెప్పగా, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్టులు, టీ20ల నుంచి తప్పుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఏ+ కేటగిరీ కొనసాగించాల్సిన అవసరం లేదని సెలెక్షన్ కమిటీ అభిప్రాయపడినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఏ+ కేటగిరీలో ఉన్న ఆటగాళ్లకు ఏడాదికి రూ.7 కోట్లు చెల్లిస్తున్నారు. ఈ గ్రేడ్ తొలగితే, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి స్టార్ ఆటగాళ్లు తక్కువ కేటగిరీకి దిగజారే అవకాశాలు ఉన్నాయి. అలా జరిగితే వారి వార్షిక కాంట్రాక్ట్ విలువ కూడా గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. ఏ కేటగిరీలో రూ.5 కోట్లు, బీ కేటగిరీలో రూ.3 కోట్లు, సీ కేటగిరీలో రూ.1 కోటి మాత్రమే చెల్లిస్తారు. వచ్చే బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈ ప్రతిపాదనపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అదే సమయంలో కొన్ని కీలక మార్పులు కూడా చోటు చేసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. దీర్ఘకాలంగా జట్టుకు దూరంగా ఉన్న మొహమ్మద్ షమీ తన కేంద్ర కాంట్రాక్టును కోల్పోయే ప్రమాదం ఉంది. మరోవైపు, అర్ష్‌దీప్ సింగ్‌కి ప్రమోషన్ లభించే అవకాశం ఉంది. అతడు సి కేటగిరీ నుంచి బీ కేటగిరీకి ఎగబాకవచ్చని సమాచారం. అలాగే వైట్‌బాల్ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్న హర్షిత్ రాణాకు కూడా మెరుగైన గ్రేడ్ దక్కే ఛాన్స్ ఉంది. అత్యున్నత కేటగిరీలో కొనసాగేది ప్రధానంగా మూడు ఫార్మాట్లలో యాక్టివ్‌గా ఉన్న ఆటగాళ్లేనని సెలెక్టర్లు స్పష్టంగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో జస్ప్రీత్ బుమ్రా టాప్ బ్రాకెట్‌లో కచ్చితంగా కొనసాగుతాడని అంచనా. అలాగే భారత క్రికెట్‌కు ముఖచిత్రంగా మారుతున్న శుభ్‌మన్ గిల్‌కు కూడా అత్యున్నత కేటగిరీ దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ మార్పులు అమలులోకి వస్తే, భారత క్రికెట్‌లో సెంట్రల్ కాంట్రాక్టుల వ్యవస్థలో ఇది అతిపెద్ద మార్పుగా నిలవనుంది.




## మెగా 158 స్టోరీపై అదిరిపోయే అప్‌డేట్..




మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం 'మన శంకర వరప్రసాద్‌గారు' విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్నారు. ఇదే ఊపులో ఆయన 158వ సినిమాను దర్శకుడు బాబీ కొల్లితో కలిసి తెరకెక్కించనున్నారు. వచ్చే నెలలో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ చిత్రం మాస్ యాక్షన్‌తో పాటు బలమైన కూతురు సెంటిమెంట్‌ను ప్రధానంగా చూపించనుందని సమాచారం. తండ్రిఉకూతురు మధ్య భావోద్వేగ బంధం, దాని కోసం చేసే పోరాటమే కథకు ప్రాణంగా నిలవనుందట. ఈ ఎమోషనల్ యాంగిల్ మెగాస్టార్‌ను కొత్త షేడ్‌లో చూపించబోతుందన్న అంచనాలు అభిమానుల్లో భారీ ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్నాయి. ఇండస్ట్రీలో ఎలాంటి ఒడిదుడుకులు వచ్చినా తన క్రేజ్ ఏమాత్రం తగ్గనివ్వని అరుదైన హీరో మెగాస్టార్ చిరంజీవి . ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'మన శంకర వరప్రసాద్‌గారు' సినిమా థియేటర్లలో మంచి సందడిని కొనసాగిస్తూ చిరు మార్కెట్‌కు మరోసారి బలమైన బూస్ట్ ఇచ్చింది. వయసుతో సంబంధం లేకుండా కథ, పాత్ర, ప్రెజెన్స్‌తోనే బాక్సాఫీస్‌ను కదిలించే శక్తి తనకే సొంతమని ఆయన మరోసారి నిరూపించారు. ఈ ఊపుతోనే ఇప్పుడు ఆయన 158వ సినిమా పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. గతంలో 'వాల్తేరు వీరయ్య'తో భారీ కమర్షియల్ సక్సెస్ అందించిన దర్శకుడు బాబీ కొల్లితో మళ్లీ కలవడం వల్ల ఈ ప్రాజెక్ట్‌పై మెగా ఫ్యాన్స్‌లో ప్రత్యేక ఉత్సాహం నెలకొంది. ఈ కొత్త సినిమా వచ్చే నెలలో లాంఛనంగా ప్రారంభం కానుండగా, మార్చి నుంచి చిరంజీవి రెగ్యులర్ షూటింగ్‌లో పాల్గొననున్నారని సమాచారం. రస్టిక్ మాస్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ చిత్రానికి సంబంధించిన కథాంశంపై ఇప్పటికే ఆసక్తికరమైన టాక్ వినిపిస్తోంది. ఇది పూర్తిగా యాక్షన్‌కి మాత్రమే పరిమితం కాకుండా, బలమైన సెంటిమెంట్, ఎమోషన్‌తో కూడిన కథగా ఉంటుందని, ముఖ్యంగా "కూతురు సెంటిమెంట్" ఈ కథలో కీలకంగా నిలుస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. తండ్రిఉకూతురు మధ్య భావోద్వేగ బంధం, దానితో ముడిపడిన సంఘర్షణలు, యాక్షన్ ఎలిమెంట్స్ కలగలిపిన కథ చిరంజీవి ఇమేజ్‌కు కొత్త డైమెన్షన్ ఇవ్వనుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ కథలో మరో హైలైట్‌గా మలయాళ ఇండస్ట్రీ అగ్ర నటుడు మోహన్‌లాల్ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారన్న వార్త అభిమానులను మరింత ఉత్సాహపరుస్తోంది. కథలో ఆయన పాత్ర చాలా కీలకమై ఉంటుందని, చిరంజీవితో స్క్రీన్ షేరింగ్ బలమైన ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుందన్న టాక్ వినిపిస్తోంది. హీరోయిన్ల విషయంలో ఇంకా అధికారిక ప్రకటన రాకపోయినా, చిరంజీవికి కూతురిగా ఓ యంగ్ అప్‌కమింగ్ హీరోయిన్‌ను ఎంపిక చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే సమయంలో బాలీవుడ్ బ్యూటీ, మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్ కీలక పాత్రలో నటించనున్నారన్న ప్రచారం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఆమె పాత్ర ఏ స్థాయిలో ఉంటుందన్నది సస్పెన్స్‌గా మారింది. చిరంజీవి కెరీర్లో సిస్టర్ సెంటిమెంట్‌తో సినిమాలు వచ్చినా కూతురు సెంటిమెంట్‌తో ఇప్పటివరకు మూవీ రాలేదు. దీంతో ఈ చిత్రం ఆయన కెరీర్లోనే ఓ మైలురాయిగా నిలవనుందని సినీ వర్గాలు అటున్నాయి. టెక్నికల్ టీమ్ విషయంలోనూ ఈ సినిమాకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మాలీవుడ్ టాప్ సినిమాటోగ్రాఫర్ నిమిష్ రవి ఈ చిత్రానికి డీఓపీగా పని చేయనున్నారన్న సమాచారం ఉంది. అలాగే సంగీత దర్శకుడిగా ఆస్కార్ అవార్డు గ్రహీత ఏ.ఆర్. రెహమాన్ పేరు వినిపించడం సినిమాపై అంచనాలను మరో మెట్టు ఎక్కిస్తోంది. అయితే మొదట సిద్ధం చేసిన కథకు దగ్గరగా ఇటీవల మరో సినిమా రావడంతో, కథలో కొన్ని కీలక మార్పులు చేసినట్లు సమాచారం. అందుకే చిరంజీవిఉ బాబీ కాంబోలో రాబోయే ఈ సినిమా పూర్తిగా కొత్త కాన్సెప్ట్‌తో, మాస్‌తో పాటు బలమైన ఎమోషన్ కలిగిన చిత్రంగా రూపుదిద్దుకుంటుందని టాక్. మెగాస్టార్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచేలా ఈ సినిమాను డిజైన్ చేస్తున్నారన్న వార్తలు అభిమానుల్లో భారీ హైప్‌ను క్రియేట్ చేస్తున్నాయి.



# ప్రియ వారియర్ లేటెస్ట్ వెకేషన్ ఫొటో షేర్



ప్రముఖ మలయాళ నటి, 'వింక్ గర్ల్' ప్రియా ప్రకాష్ వారియర్ సోషల్ మీడియాలో షేర్ చేసిన తన లేటెస్ట్ వెకేషన్ ఫోటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌ను ఊపేస్తున్నాయి. షూటింగ్స్ నుండి చిన్న విరామం తీసుకున్న ఈ ముద్దుగుమ్మ, ప్రకృతి ఒడిలో ఎంజాయ్ చేస్తున్న ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకోగా, అందులో ఆమె గ్లామరస్ మరియు స్టైలిష్ లుక్స్ చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు. థాయ్‌లాండ్‌లోని అందమైన బీచ్ తీరాల్లో రంగురంగుల మోడ్రన్ అవుట్‌ఫిట్స్ మరియు బీచ్ వేర్‌లో మెరుస్తూ, తన సహజ సిద్ధమైన అందంతో నెటిజన్లను కట్టిపడేస్తోంది. ముఖ్యంగా ఎటువంటి మేకప్ లేకుండా చాలా సింపుల్‌గా కనిపిస్తూనే, తన చిరునవ్వుతో పాత క్రష్ జ్ఞాపకాలను మళ్ళీ గుర్తు చేస్తోంది. 'బ్రో' సినిమా తర్వాత తెలుగులో కాస్త గ్యాప్ తీసుకున్న ప్రియ, ఇలా వెకేషన్ ఫోటోలతో నిరంతరం తన ఫాలోవర్లకు టచ్‌లో ఉంటోంది. ఈ ఫోటోలకు సోషల్ మీడియాలో భారీ స్థాయిలో లైక్స్ మరియు కామెంట్స్ వస్తుండటంతో, అవి క్షణాల్లో వైరల్ అయ్యాయి. కేవలం గ్లామర్ మాత్రమే కాకుండా, ఫోటోగ్రఫీ పట్ల తనకున్న మక్కువను కూడా ఈ ఫోటోల ద్వారా ఆమె ప్రదర్శిస్తోంది, ఇది ఆమె అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ విహారయాత్రలో ఆమె కేవలం విశ్రాంతి తీసుకోవడమే కాకుండా, స్థానిక సంస్కృతిని, రుచులను ఆస్వాదిస్తూ ఆ క్షణాలను కెమెరాలో బంధించి తన వ్యక్తిగత అభిరుచులను చాటుకుంటోంది. తన బిజీ షెడ్యూల్ నుండి లభించిన ఈ సమయాన్ని ఆమె పూర్తిగా తన మానసిక ప్రశాంతత కోసం, కొత్త ఉత్సాహాన్ని నింపుకోవడం కోసం వినియోగిస్తున్నట్లు కనిపిస్తోంది. పచ్చని ప్రకృతి, నీలి సముద్రం నేపథ్యంలో ఆమె దిగిన ఫోటోలు ఒక పెయింటింగ్‌లా ఉన్నాయని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. ఫ్యాషన్ ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రియ, ఈ వెకేషన్ స్టైలింగ్ ద్వారా యువతకు కొత్త ఫ్యాషన్ గోల్స్ ఇస్తోంది. ఆమె ధరించిన యాక్సెసరీస్ నుండి హెయిర్ స్టైల్ వరకు ప్రతిదీ చాలా ట్రెండీగా ఉండటంతో ఫ్యాషన్ ప్రియులు వీటిని ఫాలో అవుతున్నారు. సినిమా అవకాశాల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్న ఈ భామ, త్వరలో మరిన్ని ఆసక్తికరమైన ప్రాజెక్టులతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. అప్పటివరకు తన గ్లామరస్ అప్‌డేట్స్‌తో అభిమానులను అలరిస్తూనే ఉంటుందని ఈ తాజా ఫోటోషూట్ ద్వారా స్పష్టమవుతోంది. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉంటూ తన ప్రయాణ విశేషాలను షేర్ చేయడం వల్ల ఆమె ఫాలోయింగ్ రోజురోజుకూ పెరుగుతోంది. ఈ క్రమంలో ఆమె పోస్ట్ చేసిన ప్రతి ఫోటో ఒక సెన్సేషన్‌గా మారుతూ డిజిటల్ మీడియాలో హాట్ టాపిక్‌గా నిలుస్తోంది. దీనికి తోడు, ఆమె పంచుకున్న వీడియో క్లిప్స్‌లో సముద్రపు అలల మధ్య ఆమె చేస్తున్న సందడి చూస్తుంటే వెకేషన్ మూడ్ ఎంత ఆహ్లాదకరంగా ఉందో అర్థమవుతోంది. కేవలం స్టార్ హోదాను మాత్రమే కాకుండా, ఒక సాదాసీదా అమ్మాయిలా ప్రకృతిని ప్రేమిస్తూ ఆమె గడిపే తీరు నెటిజన్లను విశేషంగా ఆకర్షిస్తోంది. ముఖ్యంగా సూర్యాస్తమయ సమయంలో దిగిన స్పెషల్ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతూ ఆమె కెమెరా యాంగిల్స్‌పై ప్రశంసల జల్లు కురిపిస్తున్నాయి. ఫిట్‌నెస్ విషయంలో కూడా ఎంతో జాగ్రత్తగా ఉండే ప్రియ, తన టోన్డ్ బాడీని ఎలివేట్ చేసేలా తీసుకున్న జాగ్రత్తలు యువతకు స్ఫూర్తినిస్తున్నాయి. భవిష్యత్తులో ఆమె నుంచి మరిన్ని బిగ్ ప్రాజెక్ట్స్ ఆశిస్తున్న ఫ్యాన్స్, ఈ ఫోటోలను షేర్ చేస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఈ విహారయాత్ర ఆమెకు ఒక రీఛార్జ్‌లా పనిచేస్తుందని, తిరిగి వచ్చిన తర్వాత ఆమె సరికొత్త ఎనర్జీతో వెండితెరపై మెరుస్తుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఆమె ప్రయాణ కథనాలు చూస్తుంటే మనకూ ఒకసారి అలా విహారయాత్రకు వెళ్లాలనిపించేలా ఉన్నాయని కొందరు కామెంట్స్ చేస్తుండగా, గ్లోబల్ టూరిజం డెస్టినేషన్స్‌పై ఆమెకున్న అవగాహనను కూడా ఇది ప్రతిబింబిస్తోంది. మొత్తానికి ప్రియ ప్రకాష్ వారియర్ ఈ ఫోటోలతో మరోసారి డిజిటల్ ప్రపంచంలో తన పట్టును నిరూపించుకుంది.

# 'పెద్ది'తో క్లాష్.. 'ది ప్యారడైజ్'






నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మించిన భర్త మహాశయులకు విజ్ఞప్తి సంక్రాంతి బరిలో హౌస్‌ఫుల్ కలెక్షన్లతో విజయవంతంగా రన్ అవుతోంది. కుటుంబ వినోదమే బలంగా నిలిచిన ఈ సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో నాని హీరోగా రూపొందుతున్న 'ది ప్యారడైజ్' విడుదలను పరిస్థితులను బట్టి వాయిదా వేసే అవకాశం ఉందన్నారు. ఒకేసారి పెద్ద సినిమాలు విడుదలై డిస్ట్రిబ్యూటర్లపై భారం పడకూడదన్నదే తమ ఆలోచనని, సరైన సమయాన్ని ఎంచుకుని సినిమాను తీసుకువస్తామని స్పష్టం చేశారు. వరుస క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న నిర్మాత సుధాకర్ చెరుకూరి మరోసారి ఫ్యామిలీ ఆడియెన్స్ పవర్‌ను నిరూపించారు. ఆయన ఎస్.ఎల్.వి. సినిమాస్ పతాకంపై, రవితేజ హీరోగా, దర్శకుడు కిశోర్ తిరుమల తెరకెక్కించిన ' భర్త మహాశయులకు విజ్ఞప్తి ' సంక్రాంతి కానుకగా విడుదలై థియేటర్లలో హౌస్‌ఫుల్ కలెక్షన్లతో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. హాస్యంతో పాటు కుటుంబ భావోద్వేగాలకు పెద్దపీట వేసిన ఈ సినిమా పండగ సీజన్‌కు సరైన ఎంటర్‌టైనర్‌గా నిలిచింది. తక్కువ రోజుల్లో పక్కా ప్రణాళికతో షూటింగ్ పూర్తి చేయడం, రవితేజ తన ఇమేజ్‌కు భిన్నంగా ఫ్యామిలీ జానర్‌ను ఎంచుకోవడం సినిమాకు బలంగా మారాయి. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకుల నుంచి వస్తున్న పాజిటివ్ రెస్పాన్స్ నిర్మాతకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ చిత్ర విజయంపై తాజాగా మీడియాతో మాట్లాడిన సుధాకర్ చెరుకూరి... ఆంధ్రప్రదేశ్‌లో దాదాపుగా బ్రేక్‌ఈవెన్ పూర్తయ్యిందని, నైజాం సహా ఇతర ఏరియాల్లో కూడా వీకెండ్‌తో కంప్లీట్ అవుతుందని తెలిపారు. సంక్రాంతి సీజన్‌లో ఫ్యామిలీ సినిమాలకు ఉన్న డిమాండ్ మరోసారి రుజువైందని, డిస్ట్రిబ్యూటర్లు, బయ్యర్లు లాభాల్లోకి రావడం తనకు నిర్మాతగా సంతృప్తినిచ్చిందన్నారు. పెద్ద స్టార్ సినిమాలు ఉన్నప్పటికీ, సరైన కంటెంట్ ఉంటే ప్రతి సినిమాకు స్థానం ఉంటుందన్న విషయాన్ని ఈ ఫలితాలు స్పష్టం చేశాయన్నారు. తాజా ఇంటర్వ్యూలో సుధాకర్ చెరుకూరి తన రాబోయే ప్రాజెక్టులపై కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నాని హీరోగా రూపొందుతున్న ' ది ప్యారడైజ్ ' తన కెరీర్‌లో ప్రత్యేకమైన చిత్రమని, ఇండస్ట్రీలో గుర్తుండిపోయే సినిమా తీయాలన్న తన డ్రీమ్ ఈ ప్రాజెక్ట్‌తో నెరవేరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పటికే దాదాపు 60 శాతం షూటింగ్ పూర్తయిందని, మొదట మార్చిలో విడుదలకు ప్లాన్ చేసినప్పటికీ, అదే సమయంలో రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' సినిమా ఉన్న నేపథ్యంలో వాయిదా వేసే ఆలోచన చేస్తున్నామని చెప్పారు. "సంక్రాంతికి ఎక్కువ సినిమాలు విడుదలై డిస్ట్రిబ్యూటర్లపై భారం పడింది. మళ్లీ అలా జరగకూడదు. మేమంతా ఫ్రెండ్స్ కాబట్టి మాట్లాడుకుని సరైన సమయాన్ని నిర్ణయిస్తాం" అని ఆయన వ్యాఖ్యానించారు. సమ్మర్‌లో పెద్ద సినిమాలు తక్కువగా ఉండటంతో అక్కడే సర్దుబాటు చేసే అవకాశం ఉందన్నారు. ఇక ఇతర ప్రాజెక్టుల విషయానికొస్తే, దుల్కర్ సల్మాన్ ఉ పూజా హెగ్డే జంటగా రూపొందుతున్న సినిమా అద్భుతంగా వస్తోందని, అమెరికాలో 35 రోజుల కీలక షెడ్యూల్ ఉందని తెలిపారు. 'కేజేక్యూ' చిత్రాన్ని త్వరలో విడుదల చేయబోతున్నామని చెప్పారు. 'ది ప్యారడైజ్' పూర్తయ్యాక మెగాస్టార్ చిరంజీవితో సినిమా ప్రారంభిస్తామని, అది 1970ల నేపథ్యంలో సాగే పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్ కథగా ఉంటుందని వెల్లడించారు. అలాగే కిశోర్ తిరుమల దర్శకత్వంలో మరో లవ్ స్టోరీ, 'అరుంధతి' తరహా పవర్‌ఫుల్ కథపై కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. మొత్తానికి, మంచి కథలు, కుటుంబ వినోదం ఉంటే ప్రేక్షకులు తప్పకుండా థియేటర్లకు వస్తారని 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' విజయం మరోసారి నిరూపించిందని సుధాకర్ చెరుకూరి స్పష్టం చేశారు.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com